ఒకే రాత్రిలో అయిదు ఆలయాల్లో దోపిడీ

4






శుక్రవారం । 1 । జూలై । 2025 పేజీలు 5







# తాను రాటుదేలుతూ.. నలుగురికి నేర్పిస్తూ..

## రన్నింగ్ పోటీల్లో సత్తాచాటుతున్న భరత్ రాజ్

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

భిక్కనూరు జులై 31 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన భరత్ రాజ్ ఇటీవల రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టారని  బతుకుతెరువు కోసం తన తండ్రి బాబు గల్ఫ్ దేశంలో పని చేస్తూ అమ్మ వరలక్ష్మి బీడీలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని చిన్నప్పటినుండి విద్యతో పాటు క్రీడార రంగంలో ఆసక్తి ఉండడంతో ఒకవైపు చదువులో రాణిస్తూనే ఇంటర్, డిప్లమా, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ, 2020 నుండి  పరుగు పందెం పోటీలలో పాల్గొనడం మొదలు పెట్టానని ఎంత కష్టం వచ్చినా కూడా పరుగుని మాత్రం వదిలిపెట్టకుండా తాను నేర్చుకుంటూ నిరుపేద విద్యార్థులకు కూడా నలుగురికి ఉచితంగా శిక్షణ ఇస్తూ వారిని కూడా జిల్లా మరియు రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దానని, అలాగే ఆర్ఎస్ఎస్ లో రెండు సంవత్సరాల నుండి బాధ్యతగా పనిచేసి ఇప్పుడు విద్యార్థుల కోసం టి జీ వి పీలో చేరడం జరిగిందని ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ టీ జీ వి పీ గంధం సంజయ్ ప్రోత్సాహంతో టీజీవీ పి బిక్కనూర్ మండల అధ్యక్షుడిగా రాణిస్తూనే ,పేద విద్యార్థులకు శిక్షణ ఇస్తూ, విద్యార్థుల సమస్యల గురించి ఇప్పటికప్పుడు పోరాటం చేస్తూ, రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపిక అవడం జరిగిందని తన ప్రతిభను గుర్తించి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే తను అనుకున్న విధంగా రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

**ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



ఎల్లారెడ్డి జులై 31 (ప్రజా జ్యోతి) నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పై వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, గ్రామీణ పారిశుద్ధ్య సమస్యలు, మిషన్ భగీరథ పనుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులతో తమ గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగించాలని, త్వరితగతిన పూర్తిచేసిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామ పంచాయతీలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామాలకు నీటి సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు నీటి తాకిడి సమస్యలు లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొన్ని ప్రాంతాల్లో చాలా సమస్యలు తమ దృష్టికి రావడం వచ్చిందని, అధికారులు దృష్టి పెట్టి లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం చేసేందుకు సహకరించాలని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో చాలాకాలం నుంచి అటవీభూములో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ అధికారులు అడ్డుకుంటున్నారని తమ దృష్టికి రావడం జరిగిందని ఈ విషయాన్ని ఎవరు కూడా అధైర్పడద్దని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం ప్రజల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని అన్నారు. ఎక్కడ ప్రజలకు సమస్య వచ్చిన కచ్చితంగా సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అందరి సహాయ సహకారాలు కావాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పలు పంచాయతీ కార్యదర్శులను అభినందించిన ఎమ్మెల్యే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నాయని పలు పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పలు పంచాయతీ కార్యదర్శులకు సదాశివ నగర్ మండలం మండలంలోని పద్మజీ వాడి, తిర్మన్ పల్లి, గుజ్జుల్, వజ్జేపల్లి, తిమ్మాజి వాడి పంచాయతీ కార్యదర్శులను ఎమ్మెల్యే అభినందించారు. గాంధారి మండలం గుజ్జుల తండా, సోమారం, తాడ్వాయి మండలం దేవాయిపల్లి, దేమి కనకల్, నాగిరెడ్డిపేట్ మండలంలోని అచ్చయ్యపల్లి, వెంకంపల్లి, బంజారా తాండ, ఆత్మకూర్, ధర్మ రెడ్డి, కన్నాపూర్, వదల్ పర్తి, రాజంపేట మండలంలోని గుడి తాండ గ్రామపంచాయతీ సెక్రెటరీ, లింగంపేట్ మండలంలోని ఎల్లారం, కొయ్య గుండు తండా, బాయంపల్లి, కొండాపూర్, మెంగారం,నల్లమడుగు, ఎల్లమ్మ తండా, మాలపాటి, శెట్టిపల్లి సంగారెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్, సబ్దల్ పూర్,మల్లాయిపల్లి, తిమ్మారెడ్డి తండా, బ్రాహ్మణపల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఎమ్మెల్యే అభినందించారు. పనుల్లో వేగవంతం పెంచిన పంచాయతీ కార్యదర్శులకు సన్మానం చేస్తామని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పిడి విజయ్ బాల్ రెడ్డి, ఆర్డీవో పార్థ సింహారెడ్డి, డీఎల్పీఓ సురేందర్, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీపీడీఓలు (ఈఈ), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఏఈఈ), వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ రజిత వెంకటరామిరెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వ్యాయామం చేయిస్తే దివ్యాంగుల్లో మార్పు వస్తుంది



ఎల్లారెడ్డి జులై 31( ప్రజా జ్యోతి) ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులకు ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయిస్తే దివ్యాంగుల్లో మార్పు వస్తుందని ఫిజియోథెరపీ వైద్యులు అరుణ్ కుమార్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక భవిత భవనంలో తెలంగాణ సర్వ శిక్షాభియాన్ వారి సహిత విద్యలో భాగంగా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ శిబిరంలో ఒకటి నుంచి 18 సంవత్సరాల వరకు ఉన్న దివ్యాంగ చిన్నారులు ఫిజియోథెరపీ చికిత్సలు చేయించుకోవాలన్నారు. 7గురు దివ్యాంగ చిన్నారులకు వారి తల్లితండ్రుల సమక్షంలో చేయించాల్సిన వ్యాయామ పద్ధతులను ఫిజియోథెరపీ వైద్యులు ప్రత్యక్షంగా చేసి చూయించారు. తాను చూపించి చేయించిన విధంగా దివ్యాంగ చిన్నారులకు ఇంటి వద్ద ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా వ్యాయామం చేయించడం ద్వారా దివ్యాంగుల్లో తప్పకుండా మార్పు వస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులు ఉన్నటువంటి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో ప్రాథమిక దశలో స్వల్ప వైకల్యాన్ని గుర్తించి నట్లైతే ఫిజియథెరపీ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. ఈ ఫిజియోథెరపీ శిబిరంలో ఐఈఆర్పి వెంకటేష్ తో పాటు దివ్యాంగ చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా కేంద్రం చూస్తోంది



రామారెడ్డి జూలై 31 (ప్రజా జ్యోతి) బిజెపి యువమోర్చా జిల్లా కార్యదర్శి, సి ఆర్ ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇసాయిపేట నరేష్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా ఎక్కడా యూరియా, ఎరువుల కొరత లేకుండా చూస్తోంది కేంద్ర సర్కారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి కూడా సరిపడా యూరియాఅందజేస్తున్నా.రాష్ట్రంలో యూరియా కొరత లాంటి సమస్యను సృష్టిస్తోంది రాష్ట్ర కాంగ్రెస్. రైతులు ఇబ్బందులు పడొద్దని అన్నదాతల సంక్షేమం కోసం కృషి చేస్తోంది నరేంద్ర మోదీ సర్కారు. యూరియాపై 2024 వరకు రూ.1.94 లక్షల కోట్ల సబ్సిడీ అందించింది కేంద్ర సర్కారు. వాస్తవంగా యూరియా రేటు యూరియా పై కేంద్రం అందిస్తున్న సబ్సిడీ వివరాలు యూరియా బ్యాగ్(45 కేజీ) అసలు ధర – రూ.1,690/- కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.1,423/- రైతు చెల్లిస్తున్నది రూ.266/-రూపాయలు మాత్రమే ప్రతిపక్షాలు యూరియా కొరత ఉందని ఆరోపణలు చేయడం సరికాదని ఇసాయిపేట్ నరేష్ అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రోగుల సమస్యల సేకరణ



భిక్కనూరు జులై 31 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ యమీమా ఆధ్వర్యంలో ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ సమావేశంలో సీజనల్ వ్యాధుల గురించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు రక్తహీనత, మధుమేహం, క్యాన్సర్, టిబి వ్యాధులకు సంబంధించి వివరాలు గురించి చర్చించడం జరుగుతుందని అదేవిధంగా సీజనల్ వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు .ఈ నెల జూలైలో ఓపి రోగుల సంఖ్య 2094 కి ఆరోగ్య సేవలు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ, రాజమణి ,ఎం ఎల్ హెచ్ పి లు అమిత, ప్రశాంత్, పూజ మరియు అన్ని ఉపకేంద్రాలలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు

భిక్కనూరు జూలై 31( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వైద్యశాలలో ఉచితంగా చికిత్స చేసి పరీక్షించి ఆయుర్వేద ఔషధములు ఇవ్వడం జరుగుతుందని వాత వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, కీళ్లవాతము, మెడ నొప్పులు, పక్షవాతం హర్ష మొలలు, చర్మవ్యాధులు, దగ్గు, దమ్ము, జీర్ణ వ్యాధులు, కడుపులో మంట గ్యాస్ మరియు స్త్రీలకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకు ఆసుపత్రిలో చికిత్స అందించి ఔషధములు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు జోష్నా మరియు నర్సింగ్, మహమ్మద్ పాల్గొన్నారు.





## రేషన్ కార్డు పంపిణీ .. ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణ కార్యక్రమం

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 31 బీబీపేట మండలం లో గల మల్కాపూర్,తుజాల్పూర్, షేర్ బిబిపేట్ గ్రామంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డులు పంపిణీ మరియు ఇందిరమ్మ ఇల్లు పర్యవేక్షించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా గౌడ్ మండల యువజన అధ్యక్షులు మల్లు గారి మహేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు నరసింహారెడ్డి పరశురాములు నాగరాజు గౌడ్ రాకేష్ రెడ్డి పుట్ట మల్లేష్ నారాయణ రెడ్డి లింగం తదితరులు పాల్గొన్నారు





## తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు

## : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ:

భిక్కనూరు జులై 31 (ప్రజా జ్యోతి) సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నిజామాబాద్ వెళ్ళు మార్గమధ్యలో ఆగి "ప్రజా జ్యోతి " పత్రిక తో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న ఖమ్మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కమ్యూనిస్టులు బిజెపిలో చేరాలని మాట్లాడడం సిగ్గుమాలిన మాటలని వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.అసలు తెలంగాణ అంటేనే పోరాట చరిత్ర అని ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల సారధ్యంలో జరిగిన విషయాన్ని బిజెపి మర్చి పోతుందని తెలంగాణ ప్రాంతంలో మూడువేల గ్రామాలకు విముక్తి కలిగించి పది లక్షల ఎకరాల భూముల ను దొరల నుండి పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందని అలాంటి కమ్యూనిస్టులను మతోన్మాద బీజేపీలో చేరాలని అనడం అవివేకం అని అన్నారు.కమ్యూనిస్టులు ప్రజల విముక్తి కోసం పోరాటం చేస్తే బిజెపి ఆర్ఎస్ఎస్ మాత్రం బ్రిటిష్ వాళ్ళకి అనుకూలంగా పనిచేసిన చరిత్ర వాళ్ళది అని అలాంటి వాళ్ళు ఇప్పుడు కమ్యూనిస్టులను మారమనడం సిగ్గుచేటు అని అన్నారు.అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో దేవాదాయ అసైన్డ్ భూముల వేల ఎకరాలు కబ్జాకు గురవుతున్నాయని వెంటనే వాటిపై సమగ్ర సర్వేలు నిర్వహించి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని అన్నారు.ఇండ్ల స్థలాలు, పోడు భూముల సమస్యలను, గిరిజనుల మీద ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ , నాయక్ కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్ లో వన మహోత్సవం

బిక్కనూరు జూలై 31( ప్రజా జ్యోతి) తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా న్యాయాధికారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బాలుర వసతి గృహంలో నీటీ ఎద్దడి ఉందని హాస్టల్ వార్డెన్ తెలిపారు.అసిస్టెంట్ ఇంజనీర్ మిషన్ భగీరథ భిక్కనూరు మండలం ఆ సమస్యను అత్యంత ప్రధాన సమస్య గా గుర్తించి నీటి వసతి కల్పించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు .కళాశాలలో జియో ఇన్ఫర్మేషన్ విద్యార్థులు ఒక గ్రామాన్ని పూర్తిగా వార్డులను జియో రిఫరెన్సింగ్ చేసి ప్రాజెక్టు వర్క్ ని కలెక్టర్ చూపగా వారిని అభినందించారు.మరియు కళాశాల నందు ఏర్పాటుచేసిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ సంబంధించిన పనులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో సంభాషించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు అదేవిధంగా మొక్కలు నాటడానికి సహకరించిన ప్రొఫెసర్లను షలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కామారెడ్డి,తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఆటోలో మద్యం రవాణా

**అధికారుల తనిఖీలు నామమాత్రం!**

**ఎక్సైజ్ శాఖ చేతులెత్తేసినట్లు ప్రజలు ఆందోళన**




రాజంపేట జూలై 31 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామ సభల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించినట్లు అధికారికంగా ప్రకటించినా, మద్యం రవాణా మాత్రం నిర్బంధంగా కొనసాగుతోంది. నిషేధాన్ని లెక్కచేయకుండా సాగుతున్న మద్యం అమ్మకాలు గ్రామాల్లో ఆందోళనకు కారణమవుతున్నాయి. తాజాగా సిద్దాపూర్ గేటు వద్ద ప్రజా రవాణా కోసం వినియోగించాల్సిన టాటా మ్యాజిక్ ఆటోలో మద్యం తరలింపు వెలుగులోకి వచ్చింది. ప్రయాణికుల కోసం ఉన్న వాహనాల్లో మద్యం కాటన్‌లు నింపి తరలించడం వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఇది ప్రభుత్వ రవాణా నిబంధనలకు విరుద్ధంగా ఉండటమే కాక, గ్రామ యువతను మత్తుకు అడ్డంగా నెట్టి వేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండల కేంద్రంలోని పోలీసులు ఈ తరలింపును ప్రత్యక్షంగా చూసినా, మద్యం పట్టుబడిన వాహనాలపై తగిన చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "తనిఖీలు చేస్తున్నట్టు చూపిస్తారు కానీ మధ్యాహ్నం వచ్చేసరికి మద్యం నిండిన ఆటోలను వదిలేస్తున్నారు," అని ఓ గ్రామస్థుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతేకాదు, ఎక్సైజ్ శాఖ నిర్వీర్యంగా వ్యవహరిస్తోందన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. గ్రామాల్లో మద్యం విక్రయాలు తెరవెనుక సాగుతున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. "ప్రతీ మూలలో మద్యం దొరుకుతోంది. నిషేధం ఉందంటున్నారు కానీ నిబంధనలు పక్కన పడేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ఇది తెలియకుండా జరుగుతోందా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు పరస్పరంగా బాధ్యత వదిలేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. యువత భవిష్యత్ నాశనమవుతుందన్న ఆందోళనతో ప్రజలు గళమెత్తుతున్నారు. "ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పుతుంది. ప్రభుత్వం నిద్రలేచి చట్టాన్ని అమలు చేయాలి" అని వారు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీ రిజర్వేషన్ 42% అమలు చేయాలి

**రాష్ట్ర కో కన్వీనర్ కార్మిక విభాగం సల్వా చారి**

కామారెడ్డి ప్రతినిధి జూలై 31 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం కల్పిస్తామని బిసి లను మోసం చేస్తుందని యుపిఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్, కార్మిక విభాగం ప్రతినిధి సల్వా చారి, మాట్లాడుతూ రాష్ట్రం అందుకే ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో ఇందిరా చౌక్ వద్ద ఆగస్టు 4 ,5 ,6 ,7 తేదీల్లో 72 గంటలపాటు నిరాహార దీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షకు బీసీలందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యుపిఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్, కార్మిక విభాగం ప్రతినిధి సల్వా చారి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేసి పూర్తి వివరాలు సేకరించలేదని పేర్కొన్నారు. దీంతో మళ్లీ గడువు తీసుకొని ఆర్డినెన్సు తీసుకువచ్చి బీసీలకు న్యాయం చేస్తామని ప్రభుత్వం చెప్పిందని అన్నారు. దీంతో ఢిల్లీకి వెళ్లి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ విషయంలో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత వెంట జాగృతి సైనికులు అండగా ఉంటూ ప్రతి ఉద్యమంలో పాలు పంచుకొని బీసీ రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 4 ,5 ,6 ,7 తేదీల్లో తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ విశ్వబ్రాహ్మణ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు,విష్ణు చారి, గణేష్ గౌడ్, కామారెడ్డి జిల్లా జాగృతి యువజన విభాగం జిల్లా నాయకులు జొన్నల వినోద్ కుమార్, జొన్నాల రాము, రమేష్ సిహెచ్, చంద్రం, స్వామి,సంతోష్, మాలోత్ హనుమంతరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై మహేష్

ఎల్లారెడ్డి జూలై 31 (ప్రజా జ్యోతి ) మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. గురువారం పోలీసులు వాహనాలను చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ఉన్న పెండింగ్ ఫైన్లు రూ.30,000 వరకు వసూలు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని హెచ్చరించారు. ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. వాహనాలకు సంబంధించిన పత్రాలు (ఆర్ సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్) ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి.అలాగే మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పెండింగ్ ఉన్న పాత ఈ ఛలాన్ ఉన్నవారు వెంటనే చెల్లించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

వాహనాల తనిఖీలో ఎస్ఐ -2 సుబ్రమణ్య చారితో పాటు కానిస్టేబుల్ అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## కామారెడ్డి మండలంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు



కామారెడ్డి ప్రతినిధి జూలై 31, (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జన వసతి గృహంతో పాటు చిన్న మల్లారెడ్డి గ్రామంలో బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన భోజనాలు అందించాలని సూచించారు. చిన్న మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, గర్గుల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థులతో విద్యాభ్యాసం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదుల నిర్వహణ, బోధన, మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# పది ఏళ్ల నిరీక్షణకు తెర

**-ప్రజా పాలనలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీ**

**-ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



నాగిరెడ్డిపేట్,జులై31(ప్రజాజ్యోతి): పదేళ్ల తర్వాత తెలంగాణలో నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డిని రేషన్ కార్డ్ లబ్ధిదారులకు పండగ వాతావరణం కల్పించారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలకు న్యాయం జరిగిందని,ప్రజా పాలనలో భాగంగా పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఎల్లారెడ్డి డివిజన్ లో కొత్తగా 6934 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని,అందులో మొదటి విడతలో 2616 కార్డులను పంపిణి చేశామన్నారు.ప్రజా సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు పట్టించుకోవడం లేదని,సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కూమర్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నారన్నారు.ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎవరు కూడా అపోహాలు చెందకూడదని అన్నారు.నియోజక వర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం 834 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు.తెలంగాణ వెర్ హౌసింగ్ గోదాం నిర్మాణం కోసం 09 ఎకరాల ప్రభుత్వ స్థలాన్నిఅధికారుల కేటాయించగా ఈ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అడిషనల్ కలెక్టర్ విక్టర్,పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్,ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మండల కాంగ్రెస్నాయకులు రాంచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఆయా గ్రామాల అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో 56 మందికి కంటి పరీక్షలు

**ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులు డాక్టర్ రవీంద్ర మోహన్**

ఎల్లారెడ్డి, జూలై 31,(ప్రజా జ్యోతి):ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో, గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులు డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అంధత్వ నివారణ సంస్థ , బోధన్, బాన్సువాద లయన్స్ క్లబ్ వారి సంయుక్త అధ్వర్యంలో ఉచిత మోతిబిందు నిర్ధారణ, కంటి పరీక్షలను, ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య సహాయ అధికారి బి.హరికిషన్ రావు కంప్యూటర్ ద్వారా 49 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 9 మందికి మోతి భిందు ఉన్నట్లు గుర్తించి, వీరికి ఐ ఒ ఎల్ కంటి ఆపరేషన్ నిమిత్తం బాన్స్ వాడ కు పంపించినట్లు వైద్యులు తెలిపారు. 10 మందికి మెరుగైన కంటి చూపు కోసం కంటి అద్దాలు ప్రిస్క్రైబ్ చేయడం జరిగిందన్నారు. మరో ఇద్దరికి కంటి పొర వచ్చినట్లు గుర్తించి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ సరోజినీ కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు. ప్రతి గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిభిరం ఉంటుందని, ఈ అవకాశాన్ని మండల పరిధిలోని కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్య సహాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులు డాక్టర్ రవీంద్ర మోహన్, కంటి వైద్య సహాయ ఆదికారి బి.హరికిషన్ రావు, ఆర్ ఎం ఓ శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్ తనిఖీ

రామారెడ్డి జూలై 31(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మిక తనికి చేసిన ఎన్ సి డి పోగ్రామ్ ఆఫీసర్ డా.శిరీష ఆకస్మిక తనికి చేసి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ సురేష్ ను అడిగి ఆరా తీశారు.అనంతరం ఏఎన్ఎం అందరూ వారి పరిధిలో గల ప్రజలకు ఎప్పటికప్పుడు షుగర్, బీపీ,ఆల్కహాల్, అనుమానిత క్యాన్సర్ వ్యాధి గస్తులను గుర్తించి వారికి తగిన వైద్య సేవలు అందేవిధంగా చూడాలని చూపించారు.

## తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానించిన బంజారా నాయకులు



ఎల్లారెడ్డి జూలై 31(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండలంలో ఈనెల 10వ తేదీన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే తీజ్ ఉత్సవాలకు ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరుకావాలని గురువారం ఎల్లారెడ్డి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు ఖోల రాములు నాయక్ తో పాటు బంజారా నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తేజ్ ఉత్సవ ఆహ్వాహాన్ని అందజేశారు. మండలంలోని 18 తండాల హలో బంజారాల యువతి, యువకులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి సర్దార్ అమృ నాయక్, గౌరవధ్యక్షులు దేవసోత్ పిర్యా నాయక్, ఉపాధ్యక్షులు పుల్ సింగ్, లాల్ సింగ్, నాయకులు గోవింద్, దేవి సింగ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఎస్సి,ఎస్టీ, ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి ప్రతినిధి జులై 31, (ప్రజాజ్యోతి) కామారెడ్డి ఆర్టీసీ డిపో లో ఆర్టీసీ ఎస్సి, ఎస్టీ, ఉద్యోగుల అసోసియేషన్ కమిటీ ని రీజినల్ కమిటీ కార్యదర్శి మధుకర్ ఆధ్వర్యంలో ప్రచార కార్యదర్శి దత్తాద్రి ఎన్నికల అధికారిగా నిర్వహించి నూతన కమిటీ ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బి.మధు, కార్యదర్శి కె ప్రేమకుమార్, కోశాధికారి ఎస్ బాలయ్య,లిగల్ అడ్వైజెర్ యల్ న్ అజాద్, సలహా దారులు. పాటల మల్లయ్య, సామయ్య,వైస్ ప్రెసిడెంట్ జి పుల్సింగ్, ఆర్ సామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి నాయక్, యం సీతారాములు, బి హరి, యం మొగులయ్య ప్రచార కార్యదర్శి ఎం లింగం, సహాయ కార్యదర్శి సంధ్యా నాయక్ మరియు రాములు, గ్యారేజ్ సెక్రెటరీ ఎం,గంగారం, సోషల్ మీడియా అనిల్ కుమార్ సేన, మహిళా కమిటీ బి లక్ష్మి డి రాజమణి డి లావణ్య ఎం రాజి బి పద్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మరాటి నారాయణ, యాక్సిడెంట్ కమిటీ మహిపాల్, గంగ్య నాయక్, సంగ్య నాయక్ లు ఎన్నికయ్యారు. వీరు ఉద్యోగుల సమస్య ల గురించి నిరంతరం పనిచేస్తారని రిజినల్ కార్యదర్శి మధుకర్ ప్రచార కార్యదర్శి భూంపల్లి దత్తాద్రి తెలిపారు. రాష్ట్ర మరియు రిజినల్ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు.

## ఒకే రాత్రిలో అయిదు ఆలయాల్లో దోపిడీ

**భయాందోళనలో ప్రజలు**



ఎడపల్లి జూలై 31 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానాకలన్ గ్రామ శివారులో మహాలక్ష్మి, మత్తేడు పోచమ్మ, తుల్జాభవాని, పెద్దమ్మ కొలువైన అమ్మవార్ల ఆలయాలలో, అలాగే శివాలయంలో గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయ హుండీలు ధ్వంసం చేసి, విగ్రహాల అలంకరణ సామగ్రి దోచుకుపోయారు. ఇటీవలి రోజుల్లో పోచారం గ్రామ దేవాలయ ధ్వంసం ఘటన మరువకముందే ఈ ఆలయాలలో దోపిడీలు చోటుచేసుకోవడం గ్రామస్థులలో తీవ్ర భయాందోళన కలిగిస్తోంది.ఉదయం ఆలయానికి వెళ్లిన గ్రామస్థులు ఈ దోపిడీ విషయాన్ని గమనించి వెంటనే ఎడపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. గ్రామస్థులు ఆలయాలకు రక్షణ కల్పించాలని, పోలీస్ శాఖ గస్తీ బలగాలను పెంచాలని కోరుతున్నారు.ఈ ఘటన నేపథ్యంలో గ్రామాల్లో భద్రతా చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.దోచుకెళ్లిన సొత్తు వివరాలు తెలియాల్సి ఉంది.



## ఏపిఎం జగదీష్ సేవలు మరువలేనివి

**మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత**

నాగిరెడ్డిపేట్,జూలై 31(ప్రజాజ్యోతి): గత పది సంవత్సరాలుగా నాగిరెడ్డిపేట మండల ఏపీఎంగా విధులునిర్వహించిన జగదీష్ కుమార్ సేవలు మరువలేనివని మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత మరియు సిబ్బంది కొనియాడారు. సాధారణ బదిలీల్లో భాగంగా మద్నూర్ మండలానికి బదిలీపై వెళ్తున్న ఏపీఎం జగదీష్ కుమార్ కు గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో సీసీలు, వివోఏలు మండల సమాఖ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఎం జగదీష్ కుమార్ మాట్లాడుతూ తనకు విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు,ప్రజాప్రతినిధులకు, నాయకులకు, పాత్రికేయులకు,సిబ్బందికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు దత్తు, రమేష్, నారాయణ,సాయిలు,రషీద్, శ్రీనివాస్ రెడ్డి, సుజాత స్త్రీనిధి అమల అకౌంటెంట్ రాజు ,ఆపరేటర్ రవి వివిధ గ్రామాల వివోఏ లు పాల్గొన్నారు



# బంజారా భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

నాగిరెడ్డిపేట్,జూలై31(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో బంజారా భవన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు దేవసాత్ రమేష్ నాయక్ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ నాయక్మాట్లాడుతూమండలంలోని గిరిజన సమస్యలను చర్చించేందుకు గిరిజనలు పండుగలను నిర్వహించెందుకు మండల కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.అలాగే స్థలాన్ని కేటాయించి నిధులను కూడా మంజూరు చేయించగలనరని పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శంకర్,బన్సీ,బాబు,మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక గెలుపు కోసం హస్తం అడుగులు

- సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం - ప్రజల వద్దకు ప్రత్యక్షంగా మీనాక్షమ్మ
- లోపాలు సరి చేస్తే స్థానిక గెలుపు ఖాయం

ఆర్మూర్,జూలై 31 (ప్రజాజ్యోతి) జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం కొనసాగింపుగా,18 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,ప్రజలకు మరింత చేరువుగా చేరి మెరుగుపరుచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి, తెలిపారు.ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అలూర్,గగ్గుపల్లి మీదుగా పాత బస్టాండ్ వరకు 10 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు.తిరిగి 3వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పాత బస్టాండ్ లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందన్నారు.

ఈ పాదయాత్రలో జిల్లాకు సంబంధించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,బాల్కొండ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని మండలాల అధ్యక్షులు,చైర్మన్లు ,పెద్ద మొత్తంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పండిత్ పవన్, అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను,మాజీ కౌన్సిలర్ల, ఆర్మూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్, మండలాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

